క్లుప్తంగా

జీజీహెచ్‌లో కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జీజీహెచ్‌లో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వివిధ రకాల వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ అన్నారు. జీజీహెచ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆస్పత్రిలో ఇటీవల న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని, ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ సేవలలో భాగంగా యూరోలజీ సేవలను అందిస్తున్నమన్నారు. యూరోలజీ విభాగానికి చెందిన డా.శబరినాథ్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలను విజయవంతం చేయడం చాలా సంతోషమన్నారు. జిల్లాలో ఎవరైనా మూత్రాశయంలో రాళ్లతో బాధపడుతున్నట్లయితే జీజీహెచ్‌కు సంప్రదించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖలీల్‌వాడి: నగరంలోని ప్రగతినగర్‌లోగల టాక్స్ బార్ అసోసియేషన్ భవనంలో మంగళవారం జిల్లా టాక్స్‌బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఇంగు రాజేశ్వర్, కార్యదర్శిగా వేములపాటి రవీంద్ర, కోశాధికారిగా ఎస్ఎస్ ఫణి చక్రవర్తి ఎన్నికయ్యారు. గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులుగా వెంకట రమణ, శైలేష్ కుమార్, బాగుల శ్రీనివాస్, గురుప్రసాద్, ప్రసన్న, మహేష్ జాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణాలో హైదరాబాద్ తరువాత నిజామాబాద్ జిల్లాలోనే అసోసియేషన్‌కు సొంత భవనం నిర్మించుకున్నామని, ప్రస్తుతం 70 మంది సభ్యులతో అసోసియేషన్ కొనసాగుతుందన్నారు. త్వరలో మిగతా సభ్యులను కూడ చేర్చుకొని సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: నిబంధనలు పాటించకుండా పుస్తకాలు, యునిఫామ్స్ విక్రయిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలోని డీఈవోకు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా కార్యదర్శి సంజయ్ తల్లారే, మంగేష్, శివరాజ్, మహేందర్ పాల్గొన్నారు

దరఖాస్తుల వెల్లువ



మోపాల్: ప్రజాపాలన సైట్ ఓపెన్ కావడంతో మండల పరిషత్ కార్యాలయం దరఖాస్తుదారులతో మంగళవారం నిండిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ జీరో బిల్లు పథకాలు అమలు చేస్తోంది. కానీ కొందరికే లబ్ధిచేకూరడంతో చాలామంది దరఖాస్తు చేయడం కోసం ఎదురుచూశారు. ఎన్నికల కోడ్ కారణంగా రెండు నెలలపాటు ప్రజాపాలన సైట్‌ను ప్రభుత్వం మూసేసింది. ప్రస్తుతం కోడ్ ముగిసి సైట్ ఓపెన్ కావడంతో దరఖాస్తుదారులు మండల పరిషత్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. భారీ సంఖ్యలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేస్తున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆకాష్ జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సతీష్‌గౌడ్ తెలిపారు. పూణేలో ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే అండర్-18 జూనియర్ బాలుర విభాగంలో విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని పాఠశాలలో మంగళవారం అభినందించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గోదావరి, పీఈటీ అబ్బయ్య, ఉపాధ్యాయులు సునీత, యూసుఫ్‌ఖాన్, అన్నపూర్ణ, గంగాధర్, రాజమణి పాల్గొన్నారు.

నామమాత్రపు తనిఖీలు

- నగరంలోని హోటళ్లలో మున్సిపల్ అధికారుల హడావుడి
- మామూళ్లు తీసుకొని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు
- కేవలం 13 హోటళ్లకే జరిమానా

నగరంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ హోటల్‌లో ఇటీవల శానిటేషన్ ఉద్యోగులు తనిఖీలు చేశారు. హోటల్ నిర్వాహకులు నిబంధనలు పాటించకపోయినా వారికి అధికారులు ఫైన్ వేయలేదని సమాచారం. పైగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని చెప్పి ముడుపులు అందుకొని మౌనంగా ఉన్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.



నగరంలోని ఓ హోటల్ వంటగదిలో తనిఖీలు చేస్తున్న అధికారులు (ఫైల్)

నిజామాబాద్‌నాగారం: నగరంలో చాలావరకు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు కనీస నిబంధనలు పాటించకుండానే కోకొల్లలుగా వెలుస్తునేఉన్నాయి. ఏళ్ల తరబడిగా హోటళ్లలో ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో నిర్వాహకులు నాణ్యమైన పదార్థాలు, పరిశుభ్రత పాటించకుండానే వ్యాపారాన్ని నడిపిస్తున్నారు. అధికారులకు వినియోగదారులు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయింది. ఈక్రమంలో ఇటీవల మున్సిపల్ శానిటేషన్ అధికారులు నగరంలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ తనిఖీలతో హడావిడీ చేశారు. నాలుగు రోజుల పాటు పదుల సంఖ్యలో తనిఖీలు చేసి 13 హోటళ్లలకు సుమారుగా రూ.40వేల వరకు ఫైన్ వేశామని అధికారులు చెబుతున్నారు. కానీ నామమాత్రంగానే తనిఖీలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

నగర పరిధిలో వందల సంఖ్యలో హోటళ్లు ఉన్నాయి. ఇందులో టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ తదితర ఉన్నాయి. 90శాతంకు పైగా హోటళ్లలో కనీస నిబంధనలుపాటించకుండానే నడుస్తున్నాయి. ఈ విషయం ఆహారనియంత్రణ అధికారులుకు, మున్సిపాల్ శానిటేషన్ అధికారులకు తెలుసు. అయినా ఎవరికి వారు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నగరంలో ఆరు జోన్ కార్యాలయాలు ఉండగా.. నాందేవాడ, గోల్ హనుమన్, పెద్దబజార్, రాజీవ్‌గాంధీ ఆడిటోరియం, కంఠేశ్వర్, అర్సపల్లి జోన్ కార్యాలయ పరిధిలోని హోటళ్లలో ఇటీవల నాలుగు రోజుల పాటు శానిటేషన్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కానీ నిబంధనలు పాటించని హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది తనిఖీల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని అందుకే తనిఖీలు ఆపేశారని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కా పకడ్బందీతో తనిఖీలు ముమ్మరంగా చేస్తే భోజన ప్రియులకు నాణ్యమైన ఆహారం అందుతుంది. లేకుంటే నాణ్యత ప్రమాణాలు పాటించని ఆహారమే దిక్కు అవుతుందని నగరవాసులు పేర్కొంటున్నారు.

మళ్లీ తనిఖీలు చేపడతాం..

నగరంలోని హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు తదితర వాటిపై ఖచ్చితంగా మళ్లీ తనిఖీలు చేపడుతాం. పండుగ రావడంతో తనిఖీలు ఆపేశాం. నిబంధనలు పాటించని వాటిపై చర్యలు ఉంటాయి. ఎవరైనా మాముళ్లు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

– సాజిద్‌అలీ, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో

కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీపీవో తరుణ్‌కుమార్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. ఏడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 1200 మంది జీపీ కార్మికులు పని చేస్తున్నారని, వీరికి సమానపనికి సమాన వేతనం అందడం లేదన్నారు. కార్మికులకు వెంటనే బకాయి వేతనాలను చెల్లించాలని, లేకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, ప్రజాసంఘాల నాయకులు కిషన్, దామోదర్, ఆశిష్, ఆశన్న, సాయిలు, దశరథ్, లింగం, రాజేశ్వర్, కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలి



గణేష్‌నగర్‌కాలనీలోని పార్కు సరిహద్దులను చూపుతున్న కాలనీవాసులు

ఖలీల్‌వాడి: వినాయక్‌నగర్‌లోని గణేష్‌కాలనీలోగల పార్కు పక్కన ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు బాలరామ్, సభ్యులు శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కాలనీ లేఅవుట్ ప్లాట్ల ప్రకారం నిర్మాణం చేపట్టారన్నారు. కానీ కాలనీకి చెందిన భూపతిరావు 2008లో మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండానే 15 ఫీట్ల రోడ్డును కలుపుకొని పార్క్ ఫెన్సింగ్ నిర్మించి హైకోర్టుకు స్టేటస్‌కోకు వెళ్లారు. ఈనెల 4న స్టేటస్‌కోను హైకోర్టు డిస్మిస్ చేసినట్లు తెలిపారు. దీంతో ఇటీవల మున్సిపల్ అధికారులను కలిసి పార్కు సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్లను తొలగించి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. పార్క్‌కు మూడు వైపుల గోడలు నిర్మించి ఉత్తరం వైపు గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. దీంతో కాలనీ కమిటీ, కాలనీ వాసులు చందా రూపంలో ఉత్తరం వైపు ఉన్న గోడను 30 ఫీట్లు వదిలి తాత్కాలికంగా ప్రహరీ నిర్మిస్తే, భూపతిరావు, అతని అనుచరులు ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణంతోపాటు పార్కుకు ప్రహరీ నిర్మించాలని కోరారు. కాలనీవాసులు మహిపాల్‌రెడ్డి, రాజేశ్వర్ ఉన్నారు.

కమ్మర్‌పల్లిలో ఉపాధిహామీ ప్రజావేదిక



పనుల వివరాలను చదివి వినిపిస్తున్న డీఆర్పీలు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. డీఆర్పీలు గత వారం రోజులుగా మండలంలోని ఆయా గ్రామాల్లో 2023 సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు రూ. 3.16 కోట్ల వ్యయంతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై తనిఖీ చేపట్టారు. సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అక్రమాలను ప్రజా వేదికలో వెల్లడించారు. పనులకు సంబంధించి వ్యయం, ఖర్చులను చదివి వినిపించారు. మస్టర్ రోల్ చెల్లింపుల్లో జరిగిన పొరపాట్లను గుర్తించారు. ఈ పొరపాట్లపై ఎఫ్ఏ, జీపీ కార్యదర్శులకు రూ. 61వేలు జరిమానా రాశారు. డీఆర్‌డీవో సాయాగౌడ్, డీవీవో నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీపీ గౌతమి, ఏపీవో విద్యానంద్, ఎంపీవో సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

పోచారంను కాంగ్రెస్‌లోకి రానివ్వం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రుద్రూర్: ద్వితీయ శ్రేణి నాయకులను ఎదగనీయకుండా అడ్డుకున్న మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమని పోతంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ పుప్పాల శంకర్ అన్నారు. పోతంగల్ మండలం చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం ఆయన, కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోచారం అధికారంలో ఉన్న పార్టీలోనే ఉండి, అధికారాన్ని అనుభవించడం అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఆయనను పార్టీలోకి రానివ్వమన్నారు. నాయకులు గంధపు పవన్ కుమార్, కల్లూరి రామిరెడ్డి, కేశ వీరేశం, హన్మంతు, పుల్కంటి సాయిలు, మన్సూర్ ల్గొన్నారు.

కోటగిరిలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రయత్నించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పోచారం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే ఉద్దేశం లేనట్లయితే పత్రికల్లో వస్తున్న వార్తలను ఖండించాలని డిమాండ్ చేశారు. వహీద్, ఖాదర్, నజీర్, అయూబ్ ఉన్నారు.

అందుబాటులో ఎస్సీ హాస్టల్ సీట్లు

సిరికొండ: మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో ప్రవేశాల కోసం సీట్లు ఖాళీ ఉన్నట్లు హాస్టల్ వార్డెన్ సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఎలాంటి రాత పరీక్ష లేకుండానే నేరుగా వసతి గృహంలో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, నాలుగు ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్సులతో వసతి గృహంలో సంప్రదించాలని వార్డెన్ కోరారు. వివరాలకు 79978 02943, 94939 27414ను సంప్రదించాలని తెలిపారు.

యూత్ క్లబ్ ఏర్పాటు



ఇందల్వాయి: నల్లవెల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం ఫ్రంట్‌లైన్ వారియర్స్ పేరు మీద నూతన యూత్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యూత్ లోగోని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి గోపి ఆవిష్కరించారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యం తీసుకురావడానికి క్లబ్ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు ప్రశాంత్, రోహిత్, హరీష్, చరణ్ ఉన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ



మోపాల్: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను స్పెషల్ ఆఫీసర్ సుప్రజ మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా సుప్రజ మాట్లాడుతూ.. విద్యార్థినులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ప్రైవేట్ పాఠశాలల బస్సులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న ఎంవీఐ కార్యాలయంలో మంగళవారం ఎంవీఐ వివేకానంద్‌రెడ్డికి ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, అనిల్, నిఖిల్, మమత తదితరులు పాల్గొన్నారు.

రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలి

రుద్రూర్: ఉపాధి హామీ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి సురేశ్ బాబు ఆదేశించారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీకి సంబంధించి ఏడు, నర్సరీ రిజిష్టర్లను అప్‌డేట్ చేయాలన్నారు. హర్టికల్చర్, ఫాంపండ్స్ కోసం స్థల సేకరణ చేయాలని సూచించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి సాయిలు, ఉపాధి హామీ ఏపీవో మనోహర్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



లక్ష్మీప్రియనగర్ వద్ద రోడ్డు మధ్యలో ధ్వంసమైన డివైడర్

డివైడర్లకు మరమ్మతులు చేపట్టండి

నగరంలోని లక్ష్మీప్రియనగర్ వద్ద ఆర్మూర్ వెళ్లే రోడ్డు మధ్యలో డివైడర్ కూలుతోంది. నాసిరకం పనుల వల్ల ఐదర్లు కిందపడిపోతున్నాయని, దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

యోగా మన జీవనశైలిలో భాగం కావాలి



యోగా ఆసనాలు వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: యోగా, ధ్యానం మన జీవనశైలిలో ఒక భాగం కావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని తిలక్ గార్డెన్స్‌లో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసే ఒకే సాధనం యోగా అన్నారు. వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపమన్నారు.యోగా, ధ్యానమనే ఆధ్యాత్మిక సాధన మానసిక ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 21ని ఇంటర్నేషనల్ యోగా డేగా జరుపుకునే విధంగా 177 దేశాలు ఐక్యరాజ్యసమితిలో అంగీకారం తెలిపాయన్నారు. చిన్నప్పటి నుంచే యోగా సాధన చేసేలా పిల్లలను ప్రోత్సహించాలని, తద్వారా మానసికంగా, శారీరకంగా ధృడత్వంతోపాటు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఉచిత యోగా కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. బ్రహ్మనంద సరస్వతీ, క్లబ్ ప్రతినిధులు భూమయ్య, దేవేందర్, చిన్న రవీందర్, నాయకులు ఆనంద్, పవన్, కార్తీక్ పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి



నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎల్‌టీయూ) నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలో మేయర్ నీతూకిరణ్‌ను కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈనెల 20న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కార్మికుల కనీస వేతనం రూ.19500 అమలు కోసం తీర్మానం చేయాలని కోరారు. కార్మికుల కనీస వేతన సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని, లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. నాయకులు రాజు, యాదయ్య, సహదేవ్, రాజులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

భీమ్‌గల్: మండలకేంద్రంలో మంగళవారం ఆర్మూర్ డివిజన్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకనందరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. భీమ్గల్, కమ్మర్‌పల్లి ఎస్సైలు హరిబాబు, రాజశేఖర్ పర్యవేక్షణలో సిబ్బంది వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధలను పాటించాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,600	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	66,970	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	75	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	25	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	60	90
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	100
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	మహారాజా(తెలుగు)-1.45,4.45, 7.45- హరోంహర(తెలుగు)- 10.30
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.40, 10.40 హరోంహర(తెలుగు)-1.40,7.35 నీదారే నీకథ(తెలుగు)-4.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)


స్క్రీన్-1	హరోంహర(తెలుగు)-10.45,7.25, 10.40 ఇన్‌సైడ్-2(3డీ ఇంగ్లీష్) -2.00 మహారాజా(తెలుగు)-4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.25 5.00 మనమే(తెలుగు)-1.45,7.20, 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.45 10.40 మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)- 1.50 హరోంహర(తెలుగు)-4.40 నీ దారే నీ కథ(తెలుగు) -7.55
స్క్రీన్ -4	చందు చాంపియన్(హిందీ)-10.15,1.25,7.20,10.30 ముంజె (హిందీ)- 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899

WALK - IN INTERVIEW



కామారెడ్డి కేంద్రంగా ఉంటూ.. కామారెడ్డి పట్టణములో
నిర్మల్ కేంద్రంగా ఉంటూ.. నిర్మల్ పట్టణములో
Advt. Representatives / ఫీల్డ్ స్టాఫ్ కావలెను.
మీ ప్రాంతంలోనే ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగం చేయాలనుకుంటే సంప్రదించండి..
విద్యార్హత : 10వ తరగతి లేదా ఆపైన
వయస్సు : 18 సం॥లు ఆపైన
పత్రికా రంగంలో అనుభవం గల వారు మరియు కొత్తవారు కూడా సంప్రదించవచ్చు.
ఇంటర్వ్యూ తేది : 19-06-2024 బుధవారం రోజున ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రము 4 గం॥ వరకు.
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్‌తో ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు.
సాక్షి
సాక్షి సిటీ ఆఫీస్, మొదటి అంతస్తు, కవితా కాంప్లెక్స్, బస్టాండ్ రోడ్, నిజామాబాద్. సెల్ నెం. 9912220764